ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.31.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, వెనుజుల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, వెనిజులా తాత్కాలిక అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్ చర్చలు జరిపారు.
2. భారత-EU స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రపంచ GDPలో 25 శాతం ప్రభావాన్ని చూపుతుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు.
3. మహిళల భద్రతను, హక్కులను రక్షించడంలో జాతీయ మహిళా కమిషన్ ఒక కాపలాదారుగా పని చేస్తుందని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు.
4. ఐదు టీ20ల క్రికెట్ సిరీస్ లో భాగంగా తిరువనంతపురంలో ఈ రోజు జరిగే చివరి T20 మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్‌తో తలపడుతుంది.

--------------------------------

**PM MODI-VENEZUELA**

భారత్, వెనుజుల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, వెనిజులా తాత్కాలిక అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్ చర్చలు జరిపారు. వాణిజ్యం ,పెట్టుబడి, ఇంధనం, డిజిటల్ టెక్నాలజీ, ఆరోగ్యం, వ్యవసాయం, వంటి అన్ని రంగాలలో ద్వైపాక్షిక భాగస్వామ్యంపై వెనిజులా తాత్కాలిక అధ్యక్షుడు నిన్న మోదీతో ఫోన్ లో సంభాషించారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వివిధ ప్రాంతీయ , ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను పంచుకోవడంతో పాటు గ్లోబల్ సౌత్ కోసం సహకారంపై ఇరువురు నాయకులు చర్చించారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

**PIYUSH INDIA EU FTA**

భారత-EU స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రపంచ GDPలో 25 శాతం ప్రభావాన్ని చూపుతుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. గ్రేటర్ నోయిడాలో జరిగిన వరల్డ్ ఫోరం ఆఫ్ అకౌంటెంట్స్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ యూరోపియన్ యూనియన్ మాత్రమే 7 ట్రిలియన్ డాలర్ల విలువైన వస్తువులను 3 ట్రిలియన్ డాలర్ల విలువైన సేవలను దిగుమతి చేసుకుంటుందని, 10 ట్రిలియన్ డాలర్ల మార్కెట్‌ను సూచిస్తుందని గోయల్ అన్నారు. భారతదేశ ప్రస్తుత ఎగుమతులు ఒక చిన్న భాగం మాత్రమేనని భారత ముందున్న అవకాశాలు అపూర్వమైనవి చెప్పారు. గత నాలుగు సంవత్సరాలలో భారతదేశం ఎనిమిది స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసిందని మంత్రి అన్నారు. ఈ ఒప్పందాలు యూరప్ ఇతర ప్రాంతాలలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో 27 దేశాల యూరోపియన్ యూనియన్, స్విట్జర్లాండ్, లీచ్టెన్‌స్టెయిన్, నార్వే ఐస్‌లాండ్‌లతో కూడిన నాలుగు దేశాల EFTA కూటమి, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ,ఒమన్ ఉన్నాయన్నారు . ఈ ఒప్పందాలు భారతీయ ప్రతిభ, నైపుణ్యాలు యువ నిపుణులకు కొత్త అవకాశాలను తీసుకువస్తాయని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**--------------------------**

**MOR NIRMALA-BUDGET**

రేపు కేంద్ర బడ్జెట్ 2026-27 ప్రవేశపెట్టాక ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ముప్పై మంది కళాశాల విద్యార్థులతో సంభాషిస్తారు. కళాశాల విద్యార్థులు లోక్‌సభ గ్యాలరీ నుండి కేంద్ర బడ్జెట్‌ను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశాన్ని పొందుతారు. ఈ సంవత్సరం అత్యంత ముఖ్యమైన పార్లమెంటరీ కార్యకలాపాలలో ఒకదాన్ని వీక్షించే అవకాశాన్ని విద్యార్థులకు కల్పిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వాణిజ్యం, ఆర్థిక శాస్త్రం, వైద్య విద్య వృత్తి విద్యా కోర్సులు వంటి వివిధ విద్యా విభాగాల నుండి విద్యార్థులు పాల్గొంటారు. విద్యార్థులు కర్తవ్య భవన్-1లో ఉన్న ఆర్థిక మంత్రిత్వ శాఖను సందర్శిస్తారు, మంత్రిత్వ శాఖ పనితీరు, విధాన రూపకల్పన

ప్రక్రియలు , దేశ నిర్మాణంలో సంస్థల పాత్రపై అవగాహన పొందడానికి వివిధ సీనియర్ అధికారులతో సంభాషిస్తారు. తరువాత, విద్యార్థులు సీతారామన్  తో తమ ఆలోచనలు, దృక్పథాలు, ఆకాంక్షలను పంచుకుంటారు.

**NSD**

**-------------------------**

**EVE. ASHWINI - AI SUMMIT**

ఇండియా-AI ఇంపాక్ట్ సదస్సు 2026 ఫిబ్రవరి 16 నుండి 20 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతుంది. ఈ సదస్సు గ్లోబల్ సౌత్‌లో నిర్వహింస్తున్న మొదటి గ్లోబల్ AI సదస్సు. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం పాలన వంటి రంగాలలో AI ఫర్ గుడ్ సొల్యూషన్స్ అభివృద్ధిపై , అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలకు అనుగుణంగా AI గవర్నెన్స్, ఇన్నోవేషన్ పై దృష్టి పెడుతుంది.  న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. ఇండియా AI ఇంపాక్ట్ సదస్సు ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు జరిగిన అన్ని ఏఐ సదస్సులలో కెల్లా అతిపెద్దది కాబోతోందని అన్నారు. ప్రదానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో భారత్ తన కృత్రిమ మేథా వ్యవస్థను అభివృద్ధి చేసిన తీరును ఆయన ప్రశంసించారు  ప్రముఖ ఐటీ కంపెనీలు 200 కంటే ఎక్కువ AI నమూనాలను అభివృద్ధి చేశాయని మంత్రి పేర్కొన్నారు, వీటిని AI ఇంపాక్ట్ సమ్మిట్ సందర్భంగా ప్రారంభించాలని ప్రతిపాదించారు.

**S/B – ASHWIN VAISHNAV**

**NSD**

**-------------------------**

**JAISHANKAR LIBYA SOMALIA**

వాణిజ్యం, వ్యాపారం, మౌలిక సదుపాయాలు  ఇంధన రంగాలలో సహకారాన్ని పెంపొందించడంపై విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, లిబియా మంత్రి ఎల్తాహెర్ ఎల్బార్‌తో చర్చలు జరిపారు. లిబియాలోని పరిస్థితిపై  ఎల్బార్ చేసిన వివరణను  అభినందిస్తున్నానని డాక్టర్ జైశంకర్ సోషల్ మీడియా పోస్ట్ లో అన్నారు. ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి, స్థిరత్వం ,దౌత్యం కోసం  భారతదేశం మద్దతు ఇస్తుందని చెప్పారు. వాణిజ్యం, సామర్థ్య నిర్మాణం, విద్య,

ఆరోగ్యం, వంటి రంగాలలో  సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడంపై విదేశాంగ మంత్రి సోమాలియా విదేశాంగ మంత్రితో చర్చించారు.

**NSD**

-------------------------

**NADDA- NCW FOUNDATION DAY**

మహిళల భద్రతను, హక్కులను రక్షించడంలో జాతీయ మహిళా కమిషన్  ఒక కాపలాదారుగా పని చేస్తుందని కేంద్ర ఆరోగ్య  కుటుంబ సంక్షేమ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన NCW 34వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతూ, మహిళా సాధికారతలో శారీరక , మానసిక శ్రేయస్సు రెండూ ముఖ్యమైన అంశాలని నడ్డా అన్నారు. దేశవ్యాప్తంగా 1 లక్షా ఎనభై ఒక్క వేలకు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు పనిచేస్తున్నాయని  మాతాశిశు ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని నడ్డా పేర్కొన్నారు. మహిళా కేంద్రీకృత విధానాలు జాతీయ ప్రాధాన్యతగా కొనసాగుతాయని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం, సాధికారత , రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు కమిషన్ నిరంతర కృషి చేస్తుందన్నారు.

**NSD**

-------------------------

**VISAKHAPATNAM-CSIR-NIO**

విశాఖపట్నంలోని ప్రాంతీయ కేంద్రంలోని CSIR-నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ షోర్-బేస్డ్ లాబొరేటరీని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి  డాక్టర్ జితేంద్ర సింగ్ నిన్న ప్రారంభించారు. మన దేశంలో తూర్పు తీరప్రాంతం భౌగోళికంగా వైవిధ్యభరితంగా ఉందని హైడ్రోకార్బన్లు, సముద్రగర్భ ఖనిజాలు, చమురు సహజ వాయువుకు గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. భారతలో విస్తరిస్తున్న సముద్ర రంగానికి యువ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, స్టార్టప్‌లు  భవిష్యత్ వ్యవస్థాపకులను

పెంపొందించడం ద్వారా విశాఖపట్నం నైపుణ్య శిక్షణకు ప్రధాన కేంద్రంగా  అవతరిస్తుందని కేంద్ర మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

**--------------------------**

**COMPLETE SIR PROCESS**

పశ్చిమ బెంగాల్‌లోని అన్ని జిల్లాలకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ విచారణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ సూచనలు జారీ చేసింది. నోటీసుల జారీ , సేవ, విచారణల నిర్వహణ , సంబంధిత అన్ని పత్రాల నమోదును నిర్దేశించిన షెడ్యూల్‌లోపు ఖచ్చితంగా పూర్తి చేయాలని కమిషన్ పేర్కొంది. ఫిబ్రవరి 1వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు నోటీసులను సంబంధిత వ్యక్తులకు అందించాలని, బూత్ లెవల్ అధికారులు సర్వీస్ తర్వాత వెంటనే సంబంధిత పత్రాల నమోదుతో పాటు అన్ని విచారణలను తదుపరి ఏడు రోజుల్లో పూర్తి చేయాలని కమిషన్ ఆదేశించింది.

**NSD**

**--------------------------**

**NAZIRABAD FIRE UPDATE**

పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలోని నరేంద్రపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 27కి పెరిగింది. ఈ ఘటనలో మరో ఇద్దరు వ్యక్తుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అగ్నిప్రమాద సంఘటనతో సంబంధం ఉన్న వ్యక్తులను అరెస్టు చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. ఈ సంఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల బంధువులకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుండి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు ప్రకటించారు. ఈ సంఘటనలో ప్రధాన నిందితుడు గతంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విదేశీ పర్యటనలో ఆమెతో కలిసి ఉన్నారని ఆరోపిస్తూ రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా , మృతుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి డిమాండ్ చేశారు. గవర్నర్ డాక్టర్ సి వి ఆనంద బోస్ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ సంఘటనకు సంస్థ యజమాని నిర్లక్ష్యం కారణమని అన్నారు.

**NSD**

**-------------------------**

**TRUMP- FED GOVERNER**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాజీ ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ కెవిన్ వార్ష్ ను ప్రస్తుత ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ స్థానంలో నామినేట్ చేశారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ లో కెవిన్ వార్ష్ ను ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్ గవర్నర్ల బోర్డు ఛైర్మన్‌గా నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించారు. పావెల్ వడ్డీ రేట్లను తగ్గించనందుకు ట్రంప్ విమర్శించారు.

**NSD**

**-------------------------**

**CRICKET-WPL**

గుజరాత్‌లోని వడోదర ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ జట్టు 11 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్ పై విజయం సాధించింది.. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ జెయింట్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ముంబై ఇండియన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 156 పరుగులు చేయగలిగింది. రేపు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు అదే వేదికపై యుపి వారియర్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**-------------------------**

**CRICKET-T20**

ఐదు టీ20 క్రికెట్ సిరీస్ లో భాగంగా తిరువనంతపురంలో ఈ రోజు జరిగే చివరి T20 మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. బుధవారం విశాఖపట్నంలో జరిగిన నాల్గవ T20లో భారత్ 50 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 3-1 ఆధిక్యంలో కొనసాగుతోంది.

**NSD**

**-------------------------**

**SWATI::ST MP-I 31.01.2026**

**PM MODI-VENEZUELA**

Prime Minister Narendra Modi and Acting President of Venezuela, Delcy Rodríguez have agreed to further expand and deepen the bilateral partnership in all areas, including trade and investment, energy, digital technology, health, agriculture and people-to-people ties. In a statement, External Affairs Ministry said, Mr Modi received a telephone call from the Acting President of Venezuela yesterday. The two leaders exchanged views on various regional and global issues of mutual interest and emphasized the importance of their close cooperation for the Global South.<><><>

**CB/SUPARNA/0401 HRS**

**GAURAV**
**EP I 30.1.26**

**PIYUSH INDIA EU FTA**

Commerce and Industry Minister Piyush Goyal today highlighted that India-EU Free Trade Pact covers one-third of the world population and impacts 25 percent of global GDP. Addressing the World Forum of Accountants in Greater Noida, the Minister said highlighted the vast potential of the European market. Mr Goyal said that the European Union alone imports goods worth nearly 7 trillion dollars and services worth 3 trillion dollars, together representing a 10 trillion dollar market. He said India's current exports are only a small fraction of this potential and emphasised that the opportunities before India are unprecedented and must be seized. The Minister said India has signed eight free trade agreements in the last four years, reflecting a fundamental shift in the country's engagement with the global economy. These agreements, cover major economies across Europe and other regions, including the 27-nation European Union, the four-nation EFTA bloc comprising Switzerland, Liechtenstein, Norway and Iceland, the United Kingdom, Australia, New Zealand, the United Arab Emirates and Oman. The Minister noted that these agreements are opening up new and significant opportunities for Indian talent, skills and young professionals and

strengthening India’s integration with global value chains.
**<><>Suparna/2006 hrs**

**SWATI::ST** **MP-I**
**31.01.2026**

**MOR NIRMALA-BUDGET**

Finance Minister Nirmala Sitharaman will present the Union Budget 2026-27 in the Lok Sabha tomorow. After presentation of the Budget in the Lower House, the copy of the budget will be tabled in the Rajya Sabha. This will be ninth consecutive Budget presentation by Mrs Sitharaman since assuming office in 2019. It will be the third Budget of the Narendra Modi government in its third term. The Budget documents will be available on the Mobile App and the website after the completion of the Budget Speech in Parliament. Finance Minister will interact with around thirty college students from different regions of the country after the presentation of the Union Budget.

Before the budget Preparation, the Finance Minister held pre Budget consultations meetings with several stakeholders, including experts and representatives from economists, trade unions, education and health sector, MSME, trade and services, industry, economists, financial sector and capital markets. Agriculture Minister Shivraj Singh had also held extensive pre-Budget consultations on various aspects related to agriculture and rural development and submitted compiled report of suggestions to the Finance Minister. During the course of Budget preparation, various inputs have been sought from the citizens, including youth, through various platforms, which will reflect in the upcoming Union Budget 2026-27. <><><>

**CB/DIPENDRA/ANAND/0421 HRS**

**GAURAV** **EP-I**
**30.01.2026**

**EVE. ASHWINI - AI SUMMIT**

The India-AI Impact Summit 2026 will be held at Bharat Mandapam in New Delhi from 16th to 20th February this year. The summit will be the first global AI summit to be hosted in the Global South. The objective of the Summit is to enable global democratization of Artificial Intelligence and

bridging the Al divide as well as Support the development of indigenous and local Al solutions. It will also focus on development of Al for Good solutions across healthcare, agriculture and governance among others and aligning global standards andmodels of Al governance and Innovation to the needs of the developing world. Addressing a press conference in New Delhi today, Union Minister for Electronics and Information Technology Ashwini Vaishnaw said that the India AI Impact Summit has received a phenomenal response from across the world and is shaping up to be the biggest AI summit so far globally. He referred to the recent interactions of Prime Minister Narendra Modi with industry leaders, developers and innovators working across the AI value chain. The Minister stated that leading IT companies have developed more than 200 focused, sector-specific AI models, which are proposed to be launched during the AI Impact Summit.

Mr Vaishnaw said that the Summit will be based on seven themes including Human Capital, inclusion for Social Empowerment, Safe and Trusted AI, Resilience, Innovation, and Efficiency, Democratizing AI Resources and AI for Economic Growth and Social Good. He informed that so far 15 Heads of State/Government have confirmed their particpation in the event. He said, over 100 global leaders including CEOs are also participating in the upcoming Summit.

**( Byte- Ashwini Vaishnaw - https://x.com/airnewsalerts/status/2017202441310380504?s=20)**

Speaking on the occasion, Secretary, MeitY S. Krishnan said that the central objective of the India AI Impact Summit is to advance the democratisation of technology, particularly artificial intelligence, to ensure that its benefits reach a wide cross-section of society.

**<><>ANAND/ROHAN/1955 RS**

**GAURAV::LAXMI**
**EP-I** **30.01.2026**
**VISAKHAPATNAM-CSIR-NIO**

Union Minister of State (Independent Charge) for Science & Technology and Earth Sciences, Dr Jitendra Singh, today inaugurated the Shore-Based Laboratory of CSIR-National Institute of Oceanography, Regional Centre, Visakhapatnam. Dr Jitendra Singh said that the Eastern Coastal Margin of India is geologically diverse and holds significant potential for hydrocarbons, seabed minerals, oil and natural gas, largely due to heavy

sediment deposits from the Himalayan River systems. The Union Minister hoped that the Visakhapatnam Centre will also emerge as a major hub for capacity building and skill training, nurturing young scientists, researchers, startups, and future entrepreneurs for India’s expanding marine sector.

**<>Henry/Vijayawada/MAIL/1932 HRS.**

**SKS:AK NP-I 30.01.2026**

**NAZIRABAD FIRE UPDATE**

The death toll in the Nazirabad Fire incident at Narendrapur in South 24 Parganas district of West Bengal increased to 27. Today mortal remains of two more persons recovered from the incident cite. Earlier, missing diaries for 27 persons have been filed. BJP has demanded arrest of the persons associated with the fire incident. A momo company's godown caught fire in the intervening night of 25th and 26th January while workers were reportedly present inside. Prime Minister Narendra Modi expressed deep sorrow over the incident. Prime Minister announced Rs 2 lakhs for the next of kin of the deceased and Rs 50 thousand for injured from the Prime Minister's National Relief Fund. Leader of Opposition Suvendu Adhikari led a protest march today, alleging that the main culprit in the incident had accompanied Chief Minister Mamata Banerjee during her foreign trip in the past. He demanded Rs. 50 lakhs ex-gratia and a job for the family members of the dead. It is reported that the ill-fated godown was built after filling water bodies. Governor Dr C V Ananda Bose today visited the site. He said, complete negligence on the part of the administration and the owner of the establishment is the cause of the incident.<>

**KALYAN LAHA/KOLKATA/MAIL/0029 HRS**

**GAURAV EP-I**

**30.01.2026**

**NADDA- NCW FOUNDATION DAY**

Health and Family Welfare Minister Jagat Prakash Nadda today said that the National Commission for Women (NCW) has served as a watchdog, ensuring women's safety and promoting their rights. Speaking at the NCW's 34th Foundation Day Celebrations in New Delhi, Mr Nadda said that both physical and mental well-being are important aspects of women’s empowerment. The Minister said that a major paradigm shift has taken place in the health sector. He stated that in the 2017 Health Policy, the government moved from a curative approach to a comprehensive one, with a strong focus

on preventive healthcare. Mr Nadda further stated that over 1 lakh eighty one thousand Ayushman Arogya Mandirs have been made functional across the country, with maternal and child healthcare given top priority.
He informed that since 2016, more than 7.25 crore women have benefited from antenatal check-ups, and institutional deliveries have also increased to 89 percent over the past decade. He reaffirmed that women-centric policies will continue to be a national priority.

Addressing the event, Women and Child Development Minister Annapurna Devi said that the commission has made continuous efforts towards women's health, empowerment, and protection of constitutional rights. She highlighted that under the Swasth Nari Sashakt Parivar initiative, nearly 7 crore women received health check-ups and essential medical care.Several initiatives including monthly Jagriti magazine, a book on empowering motherhood and a digital training module for Tere Mere Sapne Pre-Marital Communication Centres were also launched during the event.

**<><>BHANU/SAUMYA/2007 HRS**

**SWATI** **MP-II**
**31.01.26**

**CRICKET-T20**

In Men's cricket, India will take on New Zealand in the fifth and final T20 International at Thiruvananthapuram this evening. The match will begin at 7 PM Indian Standard Time.

The Men in Blue suffered a 50-run defeat against Visitors in the fourth T20 at Visakhapatnam on Wednesday. Despite the loss, India continue to hold an unassailable 3-1 lead in the five-match series. <><><>

**CB/0434 HRS**

**SKS::AK** **NP-I** **30.01.2026**

**COMPLETE SIR PROCESS**

The Election Commission has issued strict instructions to all districts in West Bengal to ensure completion of the Special Intensive Revision (SIR) process within the stipulated timeframe. In a directive circulated to district election officials across the state, the Commission emphasized that the issuance and service of notices, conduct of hearings, and uploading of all

related documents must be completed strictly within the prescribed schedule. The directive stated that any notices yet to be delivered must be served on the concerned individuals by 5 PM on 1st February. Booth Level Officers have been instructed to upload proof of delivery into the system immediately after service. The Commission further directed that all hearings, along with the uploading of relevant documents, must be completed within the next seven days. In cases where hearings have already been conducted, details of attendance and documents collected must be uploaded to the system by 2nd February.<>

**SANDIPON/AVIRUP/KOLKATA/MAIL/2326 HRS**

**GAURAV** **EP I**
**30.1.26**

**JAISHANKAR LIBYA SOMALIA**

External Affairs Minister Dr S Jaishankar held productive discussions with his Libyan counterpart Eltaher Elbaour of Libya on advancing cooperation in trade, business, infrastructure and energy domains. In a social media post, Dr Jaishankar said he appreciated Mr Elbaour's briefing on the situation in Libya. He underscored India's advocacy of dialogue and diplomacy for enduring peace and stability in the region. The External Affairs Minister also had a productive conversation with Foreign Minister of Somalia on advancing trade, capacity building, education, health, consular and multilateral cooperation.

**<><>Suparna/2036 hrs**

**GAURAV**
**EP-II**
**30-01-2026**

**TRUMP- FED GOVERNER**

U.S. President Donald Trump today nominated former Federal Reserve

Governor Kevin Warsh as his preferred successor to current Federal Reserve Chair Jerome Powell. President Trump announced the nomination in a post on his social media platform, Truth Social that he is nominating Kevin Warsh to serve as Chairman of the Board of Governors of the Federal Reserve System. In his post, Trump backed Warsh, saying he believes Warsh would go down as one of the great Fed chairmen. The announcement comes days after the Federal Reserve voted to hold interest rates steady, with Chair Jerome Powell defending the importance of the central bank's independence. Trump has repeatedly criticized Powell for not cutting interest rates quickly enough.<><><>

**RUPESH/NET/1917 HRS**

**SWATI** **MPII**
**31.01.26**

**CRICKET-WPL**

In the Women's Premier League Cricket, Gujarat Giants defeated Mumbai Indians by 11 runs at Vadodara in Gujarat last night.

Opting to bat first after winning the toss, Gujarat Giants posted 167 runs for the loss of four wickets in stipulated 20 overs. Skipper Ashleigh Gardner with 46 runs off 28 balls and Georgia Wareham with unbeaten knock of 44 runs off 26 balls made valuable contribution. For Mumbai Indians, Amelia Kerr took two wickets.

However, Mumbai Indians failed to achieve the 168 run-target, managing to score 156 runs for the loss of seven wickets in the stipulated 20 overs. Skipper Harmanpreet Kaur was the top scorer for Mumbai with an unbeaten 82 runs off 48 balls. For Gujarat Giants, Sophie Devine and Georgia scalped two wickets each. Georgia was adjudged the Player of the Match.

Tomorrow, Delhi Capitals will take on UP Warriorz at the same venue. The match will start at 7.30 PM. <><><><>

**VIKAS/NET/0537 HRS**